Registered No. HSE/49 [Price : ₹. 1-20 Paise.

తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, WEDNESDAY, NOVEMBER 19, 2014

## TELANGANA BILLS
## TELANGANA LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Telangana Legislative Assembly on 19th November, 2014.

### L.A. BILL No. 1 OF 2014.

### A BILL TO PROVIDE FOR THE ESTABLISHMENT OF A CONTINGENCY FUND FOR THE STATE OF TELANGANA.

Whereas the State of Telangana is formed with effect from the 2nd June, 2014, under the provisions of section 3 of the Andhra Pradesh Reorganisation Act, 2014 (Central Act 6 of 2014) ;

And whereas clause (2) of Article 267 of the Constitution of India provides that the Legislature of a State

may, by law, establish a Contingency Fund in the nature of an imprest to be entitled "the Contingency Fund of the State".

And whereas it is expedient to establish such a Contingency Fund for the newly formed State of Telangana;

Be it enacted by the Legislature of the State of Telangana in the Sixty Fifth Year of the Republic of India as follows:-

**Short title and commencement.**

1. (1) This Act may be called the Telangana Contingency Fund Act, 2014.

(2) It shall come into force at once.

**Establishment of a Contingency Fund.**

2. (1) There shall be established for the State of Telangana a Contingency Fund in the nature of an imprest entitled "the Contingency Fund of the State of Telangana", and consisting of a sum of fifty crores of rupees withdrawn from the consolidated Fund of the State.

(2) Such Contingency Fund shall be at the disposal of the Governor of State of Telangana and he shall have authority to make advances therefrom for the purpose of meeting any unforeseen expenditure, pending authorization of such expenditure by the State Legislature by law under Article 205 or Article 206 of the Constitution of India.

(3) As often as any such expenditure is authorized by law as aforesaid, the State Government shall recoup to the Contingency Fund an amount equal to the advance taken from such Fund to meet the expenditure.

**Power to make Rules.**

3 (1) The State Government may, by notification, in the official Gazette, make rules to carry out all or any of the purposes of this Act.

(2) Every rule made under this Act shall, immediately after it is made, be laid before each House of the State Legislature, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature of the State agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

**Repeal.**

4. The Andhra Pradesh Contingency Fund Act, 1957 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to Article 267 (2), the Legislature of a State may by law establish a Contingency Fund in the nature of an imprest to be entitled "the Contingency Fund of the State "into which shall be paid from time to time such sums as may be determined by such law, and the said Fund shall be placed at the disposal of the Governor of the State to enable advances to be made by him out of such Fund for the purposes of meeting unforeseen expenditure pending authorization of such expenditure by the Legislature of the State by law under Article 205 or Article 206 of the Constitution of India.

In pursuance of the provisions of Section 3 of the Andhra Pradesh Re-organization Act, 2014 (Central Act 6 of 2014) a new State namely ; the State of Telangana has been formed on and from the appointed day i.e., 02-06-2014. After formation of the new State of Telangana, the Andhra Pradesh Contingency Fund established under the Andhra Pradesh Contingency Fund Act, 1957 (Act No. IX of 1957) has ceased to exist as such in so far as Telangana State is concerned.

Accordingly, it has become necessary to establish a Telangana Contingency Fund for the State of Telangana.

In view of Article 267 (2), Telangana Contingency Fund may be created with the following Aims and Objectives :

* It is notional fund where money is not actually kept for expenditure.
* It is an arrangement to meet emergent expenditure for which there is no approval of the Legislature.
* The Contingency Fund is in the nature of an imprest for meeting unforeseen and emergent expenses.

* The advance made from the fund shall be recouped by necessary supplementary provision within the same Financial Year.

* In exceptional cases where advance is given at the last part of the Financial Year when there is no scope/chance to recoup the same by necessary provision through supplementary, the same can be recouped in the next Financial Year.

Accordingly, it has been decided to enact a law for this purpose. Opportunity is also taken for repealing the Andhra Pradesh Contingency Fund Act, 1957 in so far it relates to State of Telangana.

The bill seeks to give effect to the above decision.

**EATALA RAJENDER,**
Minister for Finance and Planning

## FINANCIAL MEMORANDUM

Due to introduction of the Telangana Contingency Fund Bill, 2014 there will be immediate effect of Rs. 50.00 crores on the Consolidated Fund of the State. It is one time deduction, there is no recurring expenditure from Consolidated Fund of the State .

**EATALA RAJENDER,**
Minister for Finance and Planning

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 3 (1) of the Bill authorized the Government to issue notification or make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the Legislative Assembly of the State and will be subject to any modifications made by the Legislative Assembly.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matter of procedure.

**EATALA RAJENDER,**
Minister for Finance and Planning

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATURE

The Telangana Contingency Fund Bill, 2014 after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**EATALA RAJENDER,**
Minister for Finance and Planning

**S. RAJA SADARAM,**
Secretary to State Legislature.

## తెలంగాణ బిల్లులు

## తెలంగాణ శాసనసభ

ఈ క్రింది బిల్లు తెలంగాణ శాసనసభలో 2014 నవంబరు, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

# 2014 లోని 1వ శాసనసభ బిల్లు

## తెలంగాణ రాష్ట్రము కొరకు ఆగంతుక నిధిని ఏర్పాటు చేయుటకైన బిల్లు.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లోని 6వ కేంద్ర చట్టము) యొక్క 3వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద 2014, జూన్ 2వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రము రూపొందినందుననూ;

శాసనము ద్వారా అడ్వాన్సు డబ్బు (ఇంప్రెస్టు) స్వభావము గల "రాష్ట్ర ఆగంతుక నిధి" ని ఏర్పాటు చేయుటకు రాష్ట్ర శాసనమండలి అర్హత కలిగియున్నదని భారత సంవిధానము యొక్క 267వ అనుచ్ఛేదపు ఖండము (2)లో పేర్కొనబడినందుననూ;

కొత్తగా రూపొందిన తెలంగాణ రాష్ట్రమునకు అట్టి ఆగంతుక నిధి ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నందుననూ;

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో తెలంగాణ రాష్ట్ర శాసన మండలిచే ఈ క్రింది శాసనము చేయబడినది:-

సంగ్రహ నామము, ప్రారంభము.

1. (1) ఈ చట్టమును తెలంగాణ ఆగంతుక నిధి చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, వెంటనే అమలులోనికి వచ్చును.

ఆగంతుక నిధి ఏర్పాటు.

2. (1) తెలంగాణ రాష్ట్రము కొరకుగాను రాష్ట్ర ఆగంతుక నిధి నుండి వినియోజనము చేయుటకు యాభైకోట్ల రూపాయల మొత్తముతో కూడిన అడ్వాన్సు డబ్బు (ఇంప్రెస్ట్) స్వభావమును కలిగియున్న "తెలంగాణ రాష్ట్ర ఆగంతుక నిధి"ని ఏర్పాటు చేయవలెను.

(2) అట్టి ఆగంతుక నిధి తెలంగాణ రాష్ట్ర గవర్నరు అధీనములో ఉండవలెను మరియు భారత సంవిధానపు 205 మరియు 206వ పరిచ్ఛేదముల క్రింద రాష్ట్ర శాసన మండలి యొక్క శాసనము ద్వారా అట్టి వ్యయమును చేయుటకు అధికారమొసగబడుట పెండింగులో ఉన్నందున ఏవేని ఊహించని ఖర్చుల కొరకు అడ్వాన్సు నిధి నుండి ఖర్చు చేయుటకు ఆయన అధికారమును కలిగియుండును.

(3) రాష్ట్ర శాసనమండలి శాసనము ద్వారా అధికారమొసగబడి, ఆ విధంగా ఖర్చు చేయబడిన ఏదేని అట్టి వ్యయమును రాష్ట్ర ప్రభుత్వము, అట్టి నిధి నుండి ఖర్చు కొరకు తీసుకొనిన అడ్వాన్సుకు సమానమైన మొత్తమును ఆగంతుక నిధికి జమ చేయవలెను.

నియమములు చేయుటకు అధికారము.

3. (1) రాష్ట్ర ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ఈ చట్టము యొక్క అన్ని లేక ఏవేని ప్రయోజనములను నెరవేర్చుటకు నియమములను చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే, రాష్ట్ర శాసనమండలి అధివేశనములోనున్నచో, దాని యొక్క

ప్రతి సదనము సమక్షమున, అది అధివేశనములో లేనిచో దాని వెనువెంటనే వచ్చు అధివేశనములో మొత్తము పదనాలుగు దినములు ఉంచవలెను. అది ఒకే అధివేశనములో లేదా రెండు వెనువెంటనే వచ్చు అధివేశనములతో కూడి ఉండవచ్చును. అది అట్లు ఉంచబడిన అధివేశనము లేదా దాని వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు ముందు రాష్ట్ర శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు లేదా ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో అట్టి మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో ఉండును లేదా సందర్భానుసారముగా రద్దగును. ఏమైనప్పటికినీ, అట్టి మార్పు లేక రద్దు ఆ నియమము క్రింద అంతకు ముందు చేయబడిన దేని శాసనమాన్యతకైననూ భంగము కలిగించదు.

4. ఆంధ్రప్రదేశ్ ఆగంతుక నిధి చట్టము, 1957 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు. 1957లోని 9వ ఆంధ్ర ప్రదేశ్ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

భారత సంవిధానము యొక్క 267(2) అనుచ్ఛేదము ననుసరించి రాష్ట్ర శాసనమండలి శాసనం ద్వారా అడ్వాన్సు డబ్బు (ఇంప్రెస్టు) స్వభావమును కలిగియున్న "రాష్ట్ర ఆగంతుక నిధి" ని ఏర్పాటు చేయవచ్చును మరియు అట్టి శాసనము ద్వారా ఆయా సమయములందు నిర్ధారించబడునట్టి మొత్తములను చెల్లించవలసి యుండును మరియు 205 లేదా 206వ అనుచ్ఛేదముల క్రింద రాష్ట్ర శాసన మండలి యొక్క శాసనము ద్వారా అట్టి వ్యయమును చేయుటకు అధికారమొసగబడుట పెండింగులో ఉన్న సమయములో ఊహించని ఖర్చుల కొరకు అట్టి నిధి నుండి ఖర్చు చేయుటకు వీలుగా సదరు నిధిని రాష్ట్ర గవర్నరు అధీనములో ఉంచవలెను.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లోని 6వ కేంద్ర చట్టము) యొక్క 3వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలను పురస్కరించుకొని నియత తేదీ అనగా 02-06-2014వ తేదీన మరియు అప్పటి నుండి తెలంగాణ రాష్ట్రముగా పిలువబడు ఒక కొత్త రాష్ట్రము రూపొందింది. కొత్త తెలంగాణ రాష్ట్రము రూపొందిన తరువాత ఆంధ్రప్రదేశ్ ఆగంతుక నిధి చట్టము, 1957 (1957లోని 9వ చట్టము) క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ఆగంతుక నిధి, తెలంగాణ రాష్ట్రమునకు సంబంధించినంత వరకు అమలులో నుండదు.

తదనుసారంగా, తెలంగాణ రాష్ట్రము కొరకు తెలంగాణ ఆగంతుక నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరమేర్పడింది.

భారత సంవిధానపు 267 (2) వ అనుచ్ఛేదము దృష్ట్యా ఈ క్రింది లక్ష్యాలు మరియు ఉద్దేశాలతో తెలంగాణ ఆగంతుక నిధిని ఏర్పాటు చేయవచ్చును.

- ఇది నిధిగా భావించబడును కాని వాస్తవానికి వ్యయముకొరకు దీనిలో డబ్బును ఉంచబడదు.

– ఇది శాసనమండలియొక్క అమోదములేని సమయములో అత్యవసర వ్యయములకొరకు ఏర్పాటు చేయబడినది.

– ఆగంతుక నిధి ఊహించని మరియు అత్యవసర ఖర్చులకొరకు అడ్వాన్సు డబ్బు (ఇంప్రెస్టు) స్వభావం కలిగినది.

– నిధి నుండి చేయబడిన అడ్వాన్సును అదే ఆర్థిక సంవత్సరములోపల అవసరమైనట్టి అనుబంధ నిబంధన ద్వారా తిరిగి భర్తీ చేయవలెను.

– అసాధారణ పరిస్థితుల్లో ఆర్థిక సంవత్సరపు చివరి భాగంలో అడ్వాన్సు ఇవ్వబడి, అవసరమైన అనుబంధ నిబంధనచే దానిని తిరిగి భర్తీ చేయు అవకాశము/ వీలు లేని సందర్భములో దానిని తదుపరి ఆర్థిక సంవత్సరములో తిరిగి భర్తీ చేయవలెను.

తదనుసారంగా, ఈ ప్రయోజనము కొరకు చట్టమును చేయాలని, తెలంగాణ రాష్ట్రమునకు సంబంధించినంత వరకు ఆంధ్రప్రదేశ్ ఆగంతుక నిధి చట్టము, 1957ను రద్దుపరచాలని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలు పరచుటకు ఉద్దేశించినది.

ఈటెల రాజేందర్,
ఆర్థిక, ప్రణాళిక శాఖా మాత్యులు.

## ఆర్థిక వివరణ

తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు, 2014ను ప్రవేశపెట్టడంవలన రాష్ట్ర సంచిత నిధిపై 50 కోట్ల రూపాయల సత్వర భారము పడుతున్నది. ఇది ఏక మొత్తపు తగ్గింపు అయినందున రాష్ట్ర సంచిత నిధి నుండి ఏలాంటి ఆవృత్త వ్యయము ఉండదు.

ఈటెల రాజేందర్,
ఆర్థిక, ప్రణాళిక శాఖా మాత్యులు.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 3 (1) దానిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీ చేయుటకు లేక నియమములు చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. మరియు అట్లు చేయబడిన నియమములు లేక్క జారీచేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్రశాసనమండలి సమక్షంలో ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై వుండును.

ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

ఈటెల రాజేందర్,
ఆర్థిక, ప్రణాళిక శాఖా మాత్యులు.

తెలంగాణ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళి లోని **95**వ నియమము క్రింద వివరణ.

తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు, 2014 ను రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఈటెల రాజేందర్,
ఆర్థిక, ప్రణాళిక శాఖా మాత్యులు.

ఎస్. రాజ సదారామ్,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed and Published by the Commissioner of Printing at Telangana Legislative Assembly Press, Hyderabad.
2014.